క్లుప్తంగా

టీడీపీకి ఓటు వేసి మోసపోవద్దు



ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి మోసపోవద్దని ప్రజలను ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 30వ వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఓటు వేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. పథకాలు అమలు కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. అనంతరం హర్షవర్ధన్‌రెడ్డి క్రిష్ణాపురం 2వ రోడ్డులో ఉంటున్న పార్టీ నాయకుడు అన్వర్‌బాషాను పరామర్శించారు. కాళ్లకు ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలసి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుత్తి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే సీఎస్ఐ చర్చి బయట ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అనంతరం సీఎం వైఎస్ జగన్ ఆరోగ్యం కుదుటపడాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సీఎస్ఐ టౌన్ చర్చిలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కోనా మురళీధర్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మండల సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, కొత్తపల్లి రంగయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, కౌన్సిలర్లు వరదరాజులు, నజీర్, కేవీ రమణ, ఫరూక్, వాల్మీకి శివ, నరేష్, చెన్నాజీ, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే జగనన్నకు తోడుగా నిలవాలి



మల్లేనిపల్లిలో పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలే తోడుగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని బందార్లపల్లి, మల్లేనిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ వేణు, శేఖర్, దస్తగిరి, నాగార్జున, లక్ష్మంపల్లి హరికృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సత్యంరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల సహా మహిళ అదృశ్యం



లక్ష్మీదేవి, పిల్లలు దినేష్‌కుమార్, సౌజన్య (ఫైల్)

పెద్దవడుగూరు: మండలంలోని చిత్రచేడు గ్రామానికి చెందిన ఇసుక లక్ష్మీదేవి అనే మహిళ తన ఇద్దరి పిల్లల సహా అదృశ్యమైనట్లు ఆమె తండ్రి నరసింహులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో చర్చికి వెళ్తున్నాని చెప్పి తన ఇద్దరు పిల్లలు దినేష్‌కుమార్, సౌజన్యతో ఇంటి నుంచి వెళ్ళింది. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేశారని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ తెలిపారు.

జగన్‌పై హత్యాయత్నం బాబు కుట్ర

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. ఇది పిరికిపందల చర్య అని ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, శింగనమల అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక చంద్రబాబు దాడి చేయించారని వారు ఆరోపించారు. ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా జగన్ మరోసారి సీఎం అవుతారన్నారు. సీఎంపై దాడిని నిరసిస్తూ తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి.

- ప్రజాదరణ ఓర్వలేక దాడులు
- వైఎస్సార్‌సీపీ నాయకుల నిరసనలు





బీకేఎస్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, గుంతకల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడడం పిరికిపంద చర్య అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ అన్నారు. సీఎం వైఎస్ జగ్‌పై రాయితో దాడికి నిరసనగా ఆదివారం మండలంలోని బొమ్మలాటపల్లి గ్రామంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బస్సు యాత్రలో వస్తున్న జనా ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఓర్వలేక ఓటమి భయంతో కుట్రలు పన్నుతున్నారన్నారు. కుట్రలు పన్నడం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎంత మంది కలిసొచ్చినా, ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లో జగన్‌పై ఉన్న అభిమానాన్ని దూరం చేయలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, పార్వతి, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, లలితా కళ్యాణి, బయపరెడ్డి, రంగా, సాయి, సాకే లక్ష్మీనారాయణ, కాటమయ్య, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజల్లో జగన్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, లోకేష్, జనసేన అధ్యక్షుడు లోకేష్ కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్‌పై దాడిలో వీరి హస్తం ఉన్నట్లు ఆరోపించారు. కేంద్రం విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.

జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే భౌతికదాడులు

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నికల్లో ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబు కూటమి పచ్చబ్యాచ్ ద్వారా భౌతికదాడులకు తెగబడుతోందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం పోర్టర్స్ లైన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. బస్సు యాత్రలో జగనన్నపై జరిగిన హత్యాయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నారు. ఇలాంటి దాడులు, ఉడత ఊపులకు జగనన్న భయపడరన్నారు. ఎన్నికల్లో వచ్చే ఫలితాలతో చంద్రబాబుకు రాజకీయ సమాధి తప్పదన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, పార్టీ నేతలు యూసుఫ్‌ఖాన్, వెంకటరెడ్డి, దశరథరెడ్డి, తిమ్మారెడ్డి, దౌలా, రియాజ్, నూర్‌నిజామి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడి హేయం

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్ అన్నారు. జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లారు. దాడిపై సమగ్ర విచారణ జరిపించి దుండుగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, కౌన్సిలర్లు విద్యారాణి, కుమారి, మెహరున్నీసా, చాంద్‌బాషా, లింగన్న, కోఆప్షన్ సభ్యులు ఫ్లయింగ్‌మాబూ, రాజశేఖర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, నాయకులు ఎద్దుల శంకర్, సంపత్, నూర్‌నిజామి, నాయుడు, గోపా జగదీష్, పాండు, పరుశురాముడు, గోవింద్‌నాయక్. జయరామిరెడ్డి పాల్గొన్నారు.

గుత్తి: సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కుట్రేనని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గుత్తిలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోనా మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, మండల సచివాలయ కన్వీనర్ సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి మాట్లాడారు. ఎంత మందితో జతకట్టినా గెలవలేమని తెలుసుకుని సీఎం జగన్‌పై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, కొత్తపల్లి రంగయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, కౌన్సిలర్లు వరదరాజులు, నజీర్, కేవీ రమణ, ఫరూక్, వాల్మీకి శివ, నరేష్, చెన్నాజీ, రమేష్‌రెడ్డి, వెల్డింగ్ రవూఫ్, సుధాకర్, జీపు రమణ, సునీల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: ప్రజా క్షేత్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎవ్వరూ భయపెట్టలేరని, ప్రజలే ఆయన కు రక్షణగా నిలుస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం గార్లదిన్నెలో వైఎస్సార్ సీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ఈశ్వరయ్య, వెంకటశివారెడ్డి, తాలిరెడ్డి, బీఎస్ రామాంజనేయులు, బూదేడు సర్పంచు శివాంజనేయులు, మర్తాడు ఎంపీటీసీ తిమ్మారెడ్డి, ప్రసాద్, పరమేష్, ఓబిలేసు, నాగేంద్ర పాల్గొన్నారు.



గుత్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



యాడికిలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

యల్లనూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి టీడీపీ, జనసేన కూటమిలు గుండాలచేత రాళ్లదాడి చేయించారని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివారం జిల్లా నాయకుడు పసుపులేటి సందీప్‌రాయల్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిపై దాడి చేసిన వారు పిరికిపందలన్నారు.

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి చేయడం పిరికిపంద చర్య అని ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, జేసీఎస్ కన్వీనర్ శివప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి చంద్ర బాబు నాయుడుకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఫరూక్, హరీష్ రెడ్డి, కిరణ్, పొంతల హరీష్, పోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడగూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల తో దాడి చేయడం అమానుషమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని బందార్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యాయత్నం బాధాకరం: పెద్దారెడ్డి



తాడిపత్రిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం బాధాకరమని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దాడి రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ముఖ్యమంత్రిపై హత్యాయత్నం వెనుక టీడీపీ కుట్ర దాగి ఉందన్నారు. రాజకీయాల్లో ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. దాడికి పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. ముఖ్యమంత్రి సిద్ధం సభలు, బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్న ఈర్ష్యతో హత్యాయత్నానికి పాల్పడినట్టు అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల అండ ఉందన్న విషయాన్ని టీడీపీ నాయకులు మరచిపోతున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెపుతారన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ

- ప్రచారంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ

బుక్కరాయసముద్రం: సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకర్ నారాయణ అన్నారు. మండలంలోని కేకే అగ్రహారం, సంజీవపురం, బొమ్మలాటపల్లి గ్రామాల్లో వారు ఆదివారం 'మన గ్రామానికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ అన్నారు. సీఎం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ విజయానికి దోహదపడతాయన్నారు. సీఎం వైఎస్ జగనన్న చేపడుతున్న బస్సుయాత్రలో అశేష ప్రజానీకం స్వచ్ఛందగా తరలి వచ్చి మేమంతా వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు సిద్ధం అంటూ మద్దతు తెలుపుతున్నారన్నారు. చంద్రబాబు ధనవంతులకే సీట్లు కేటాయిస్తూ రూ.కోట్లు గడిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగనన్న పేద బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో సీట్లు కేటాయిస్తూ సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. చంద్రబాబు ఎన్ని పార్టీలతో కలసి వచ్చినా ఓటమి పాలవ్వడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆలూరు రమణారెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, భాగ్యమ్మ, యువ నాయకుడు ఎర్రిస్వామిరెడ్డి, మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్‌రెడ్డి, సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ముసలన్న, నాగలింగారెడ్డి, నారాయణ, వెంకటరామిరెడ్డి, రామ్మోహన్, నరసింహారెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, రామచంద్ర, రామ్మోహన్, ఓబిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వంద మంది చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని సంజీవనగర్‌లో ఆదివారం వంద కుటుంబాలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం, ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వెంకటక్రిష్ణారెడ్డి, రామలింగేశ్వరరెడ్డి , శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, రామేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సుమంత్‌రెడ్డి, జయమోహన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, లాల్‌బాష, జాకీర్, అజీర్‌రావు, ఖాజా, అజంతుల్లా, నాగరాజు, పుష్పరాజులతో పాటు వంద కుటుంబాలున్నాయి.

జేసీ 'షేవ్ తాడిపత్రి'గా మారుస్తున్నాడు..

మున్సిపల్ ఎన్నికల్లో జేసీ సేవ్ తాడిపత్రి నినాదాన్ని నమ్మి ఓట్లు వేసినందుకు నేడు షేవ్ తాడిపత్రిగా మారుస్తున్నాడని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేద్కర్ భవన్ కోసం దళితులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారన్నారు. వారి ఓట్లతో గెలిచిన జేసీ ప్రభాకర్‌రెడ్డి ఏనాడూ అంబేడ్కర్ భవన్ గురించి అలోచించలేదన్నారు. తాను కట్టించేందుకు ముందుకు వచ్చినా అడ్డంకులు సృష్టిస్తూ దళిత వ్యతిరేకిగా మారాడన్నారు. ఈ ఎన్నికల్లో కుమారుడిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే తాడిపత్రిని ప్రక్షాళన చేస్తానని డాంబికాలు పలుకుతున్నాడన్నారు.తాడిపత్రి మున్సిపాలిటీలో అభివృద్ధికి అడ్డుపడుతున్నాడన్నారు. అమృత్ పథకం కింద రూ.50 కోట్లను తీసుకువస్తే వాటి పనులు చేయకుండా అడ్డుపడుతూ.. అభివృద్ధి గురించి ఆయన మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోసారి తనను గెలిపిస్తారన్నారు.

ఘనంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

గుంతకల్లు రూరల్/తాడిపత్రి అర్బన్: గుంతకల్లులోని అగ్రిమాపక శాఖ కార్యాలయంలో ఆదివారం అగ్నిమాపక శాఖ జిల్లా సహాయ అధికారి ఎస్. అశ్వర్థ ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్న వారోత్సవాల కరపత్రాలను అగ్నిమాపక శాఖ అధికారి అశ్వర్థ, వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య, సెబ్ ఇన్‌స్పెక్టర్ బీ మల్లికార్జున ఆవిష్కరించారు. అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అలాగే తాడిపత్రిలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అగ్నిమాపకశాఖాధికారి మోహన్‌బాబు, మెటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మన గుంతకల్లును కాపాడుకుందాం





టీడీపీ మైనార్టీ నేత యూసుఫ్‌ఖాన్‌కు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వైవీఆర్, పామిడిలో ముస్లింలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి
- వైఎస్సార్‌సీపీలోకి 500 మంది టీడీపీ కార్యకర్తల చేరిక

గుంతకల్లుటౌన్: కర్నూలు జిల్లా ఆలూరులో అరాచకశక్తులుగా పేరు సంపాదించిన మాజీ మంత్రి, గుంతకల్లు టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుల నుంచి గుంతకల్లు నియోజకవర్గాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విద్యానగర్ రోడ్-1లో టీడీపీ మైనార్టీ జిల్లా నేత నసీబ్ యూసుఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలకు చెందిన సుమారు 500 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలూరులో జయరామ్ సోదరులు సాగించిన అరాచకాలు, అసాంఘిక కార్యకలాపాలతో విసిగివేసారిన అక్కడి ప్రజలు ఓడిస్తారని తెలిసే జగనన్న అతడికి సీటివ్వలేదన్నారు. గుంతకల్లును దోపిడీ చేయాలనే కుట్రతోనే చంద్రబాబుకు కోట్ల రూపాయలు లంచాలిచ్చి, ఆయన కాళ్లు మొక్కి టీడీపీ సీటు తెచ్చుకున్నాడన్నారు. అరాచకశక్తులకు చోటిస్తే గుంతకల్లు సర్వనాశనమవుతుందని, అందువల్ల ప్రజలు మంచి-చెడులను బేరీజు వేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుమోబాషా, మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, గాది లింగేశ్వరబాబు, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, సింగిల్‌విండో మాజీఅధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, వ్యాపారవేత్తలు తిమ్మారెడ్డి, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

టీడీపీ మైనార్టీ జిల్లా నేత, ట్యాంకర్స్ అసోసియేషన్ కార్యదర్శి నసీబ్ యూసుఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆయన సోదరులు నసీబ్‌దౌలాఖాన్, నసీబ్ రియాజ్‌ఖాన్, ఇమ్రాన్, ఫైజల్, సోనూ, సల్మాన్, అఫ్జల్, నవాజ్, గౌస్, ఏఎండీ ఫ్రూట్స్ మండీ మైనుద్దీన్, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్ కుమారులు సత్తార్, ఖలీల్,ట్యాంకర్స్ అసోసియేషన్ నాయకులు రఫీ, హరి, చాంద్, గౌస్, ఠాగూర్‌తో పాటు 480 మంది టీడీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే వారందరికీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్‌వలి ఆధ్వర్యంలో 30 మంది రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు కరీం, షేర్‌ఖాన్, నాగరాజు, మస్తానయ్య, రహిమాన్ తదితరులు పార్టీలోకి చేరారు.

జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించండి

పామిడి: రాష్ట్ర సంక్షేమమే పరమావధిగా పనిచేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక షాదీఖానాలో టీడీపీ, జనసేన నుంచి భారీగా ముస్లిం కుటుంబాల పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తేవాలన్నారు. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బీసీ విభాగం డైరెక్టర్ దత్తు, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, సునీల్ రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు ఫర్యాద్, గౌస్, బోయ రామచంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుంచి 200 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పామిడిలోని షాదీఖానాలో ఆదివారం టీడీపీ-జనసేన నుంచి కలామ్, సాదక్‌వలి, యూసూఫ్‌ఖాన్ తదితరల ఆధ్వర్యంలో 200 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదరంగా స్వాగతించారు, అలాగే బైబిల్ మిషన్ చర్చి ఆదివార ఆరాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా బైబిల్ మిషన్ పాస్టర్ అద్భుతకుమార్ ఎమ్మెల్యే విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

గుత్తి రూరల్: మండలంలోని కె.ఊబిచెర్ల, కరిడికొండ, వన్నేదొడ్డి, ఇసురాళ్లపల్లి, జక్కలచెరువు, గాజులపల్లి, గొందిపల్లి, ఎంగిలిబండ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి ఆదివారం తెలిపారు. వారు మాట్లాతుడూ ఉదయం 9 గంటలకు కె.ఊబిచెర్లలో ప్రచారం ప్రారంభమవుతుందని జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ నాయకులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఉదయం 7.30 గంటలకు మండలంలోని కోటంకలో ప్రచారం ప్రారంభమై బూదేడు, సంజీవపురం, క్రిష్ణాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తారన్నారు.

16 నుంచి ఎమ్మెల్యే పర్యటన

పెద్దపప్పూరు: ఎన్నికల దృష్ట్యా ఈనెల 16 నుంచి మండలంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విస్తృత పర్యటన చేపట్టనున్నట్లు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

సాక్షి నెట్‌వర్క్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగానే సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాలు, మాల ఉద్యోగుల సంఘం, దళిత సంఘాలు, దండోరా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీకేఎస్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, పైలా నరసింహయ్య





పామిడిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



తాడిపత్రిలో కేక్ కట్ చేసి నాయకులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి